క్లుప్తంగా

ఈవీఎం కమిషనింగ్‌పై శిక్షణ



ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలపై శిక్షణ ఇస్తున్న చంద్రగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఈవీఎం కమిషనింగ్‌పై చంద్రగిరి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు, సెక్టర్ అధికారులకు, బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు, బీఎల్‌ఓలకు ఈవీఎం కమిషనింగ్‌పై నాలుగో విడత శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ రోజున చేపట్టాల్సిన విధులు తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ శిక్షణలో 150 మంది సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను ఆదరించండి



మాట్లాడుతున్న విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని

తిరుపతి కల్చరల్: అక్రమ రవాణాకు గురైన బాధితులు, సెక్స్ వర్కర్స్ సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించి, వారి సమస్యలు పరిష్కరించి, ఆదరించాలని విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 2022 నాటికి దేశంలో సుమారు 1.40 లక్షల మంది వ్యభిచార వృత్తిలో ఉన్నారని పేర్కొన్నారు. జీవనోపాధి లేకపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేరిట మోసపోతూ ఈ వృత్తిలోకి వెళ్లి దీనావస్థలో ఉన్నారన్నారు. అక్రమ రవాణా బాధిత మహిళలకు, సెక్స్ వర్కర్స్‌కు పునరావాసం కల్పించడంలో, వారికి నష్టపరిహారం అందించి, జనజీవనస్రవంతిలో చేర్చే దిశగా ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో హెల్ప్ కమ్యూనికేషన్ ప్రతినిధి రామ్మోహన్, విముక్తి రాష్ట్ర ఉప కార్యదర్శి శాంతి, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

మేలో తిరుమలలో విశేష ఉత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మే నెలలో జరిగే ఉత్సవాలను టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. మే 3న శ్రీ భాష్యకారుల ఉత్సవాల ప్రారంభం, 4న సర్వ ఏకాదశి, 10న అక్షయ తృతీయ, 12న శ్రీభాష్యకారుల శాత్తుమొర, శ్రీరామానుజ జయంతి, శ్రీశంకర జయంతి నిర్వహిస్తారు. 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు, 22న నృసింహ జయంతి, తరిగొండ వెంగమాంబ జయంతి, 23న శ్రీ అన్నమాచార్య జయంతి, కూర్మ జయంతి వేడుకలు జరుగుతాయి.

గాయని, నటి శ్రీప్రియకు నంది అవార్డు



గాయని, నటి శ్రీప్రియను నంది అవార్డుతో సత్కరిస్తున్న శిఖరం ఆర్ట్ థియేటర్స్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి రైల్వే కాలనీకి చెందిన జీఎల్.కుమార్ కుమార్తె గాయని, సీరియల్ నటి జి.శ్రీప్రియ ఉత్తమ నటిగా నంది అవార్డు అందుకున్నారు. ఆమె చిరంజీవి సౌభాగ్యవతి, గుండమ్మ కథ సీరియల్స్‌లో అత్యుత్తమ నటనా ప్రతిభ చాటడంతో శిఖరం ఆర్ట్ థియేటర్స్ వారు నంది అవార్డు ప్రదానం చేశారు. శనివారం హైదరాబాద్‌లో సీరియల్స్ నటీనటులను ప్రోత్సహిస్తూ హైదరాబాద్‌లో నిర్వహించిన నంది అవార్డుల ప్రదానోత్సవంలో ఆమెను నిర్వాహకులు నంది అవార్డుతో ఘనంగా సత్కరించారు.

అలరించిన కూచిపూడి నృత్యం



కూచిపూడి నృత్య ప్రదర్శన

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కూచిపూడి నాట్యం ప్రేక్షకులను అలరించింది. చిత్తూరుకు చెందిన జయశ్రీ స్కూల్ ఆఫ్ కూచిపూడి, నాట్య గురువు వనజాక్షి ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నాట్యం చేసిన కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నవరత్నాలు నవ శకానికి నాంది



- ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన మగాడు జగనన్న
- రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తిరుపతి నియోజకవర్గ అభివృద్ధి
- మీ ఓటుతో ఆదరించండి.. మీ బిడ్డగా సేవ చేస్తా
- భూమన అభినయ్ జోరుగా ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో అభినయ్‌తో సెల్ఫీలు దిగుతున్న స్థానికులు



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



భూమన అభినయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జన సందోహంలో ఓ భాగం

తిరుపతి మంగళం: దేశంలో ఎక్కడా లేనివిధంగా నవరత్నాలతో రాష్ట్రంలో నవశకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారని, ఐదు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి, సంక్షేమం జగనన్న పాలనలోనే జరిగిందని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ పేర్కొన్నారు. గత ఐదేళ్లల్లో జగనన్న అందించిన సంక్షేమ పాలన దేశ రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందన్నారు. తిరుపతి 10, 11, 26, 27వ డివిజన్లలో ఆదివారం కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, తాజిన్ ఉదయ్‌వంశీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ వేలాది మందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నకు జేజేలు పలుకుతూ అభినయ్‌కి హారతులతో స్థానిక ప్రజలు నీరాజనం పలికారు. తిరుపతిలో చిత్తూరు రౌడీమూకలు, కూటమి నేతల అరాచకాలు కళ్లారా చూస్తున్నామని, వారికి ఓటుతో బుద్ధి చెబుతామని స్థానిక ప్రజలంతా ముక్త కంఠంతో తెలిపారు. ఎన్నికల సమయంలోనే చిత్తూరు గూండాలు ఇంతటి ఆగడాలు చేస్తే వీరికి ఓట్లు వేసి గెలిపిస్తే తిరుపతి ఆధ్యాత్మిక నగరాన్ని అరాచకంగా మార్చేస్తారని స్థానిక ప్రజలు మండిపడ్డారు. 'అభినయ్ రానున్న ఎన్నికల్లో మా ఓట్లు నీకే వేస్తాం.. నువ్వే మా ఎమ్మెల్యే' అని స్థానిక ప్రజలు చెప్పారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశంలోనే ఏపీ అగ్రభాగాన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి రావాలని స్పష్టం చేశారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనమన్నారు. నవరత్నాల పథకాలను ఇంటింటికి అందించేందుకు వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిన ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తిరుపతి అసెంబ్లీ నుంచి అవకాశం కల్పిస్తే.. కనీవినీ ఎరుగని రీతిలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, దొడ్డారెడ్డి మురళీరెడ్డి, భరణీయాదవ్, మార్కెట్ గురవారెడ్డి, తులసీయాదవ్, రూపేష్ రెడ్డి, చింతా రమేష్‌యాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాం

- సంక్షేమ పథకాలు ఇంటివద్దకే చేరాలంటే.. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి
- మన ఊరికి– మన మోహిత్ కార్యక్రమానికి విశేష స్పందన
- బైక్ ర్యాలీతో కేక పుట్టించిన యువత
- నెన్నూరు పంచాయతీలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



మల్లంగుంటలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి



గాంధీపురంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

రామచంద్రాపురం: సీఎం జగనన్న ఆశీస్సులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెన్నూరు, తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట, నాగూరుకాలనీ, గాంధీపురంలో మన ఊరికి– మన మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీ రామాపురం నుంచి నెన్నూరు వరకు యువత చేపట్టిన బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. మండల నాయకులు గజమాలతో సత్కరించి ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలోనే రామాపురంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రతి గడపకు వెళ్లి తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో జరగబోయే మంచిని వివరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా, మీ ఇంటి బిడ్డగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

జగనన్న మేనిఫెస్టోతో పేదలకు మేలు

ప్రజలకు మరింత నమ్మకాన్ని పెంచేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఉందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టోపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు. సంక్షేమ పాలనను కొనసాగిస్తామని అన్నివర్గాల ప్రజలకు మరోసారి భరోసా ఇచ్చారన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అన్ని వర్గాలకు సపరిపాలన అందించే సత్తా కేవలం సీఎం జగనన్నకే ఉందన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, వెంకటేష్, భాస్కర్ యాదవ్, లోకేష్ పాల్గొన్నారు.



నాగూరుకాలనీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి గజమాలతో సత్కారం

అబివృద్ధికి కేరాఫ్ అభినయ్





తిరుపతి 29వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భూమన మోనీషకు హారతులు పడుతున్న మహిళలు, 9వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న, గౌతంరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో అభినయ్ సతీమణి భూమన మోనీష

తిరుపతి మంగళం: అభివృద్ధికి కేరాఫ్ అభినయ్ అన్నట్లుగా తిరుపతి ప్రజల గుండెల్లో తన భర్త, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ స్థానం సంపాదించుకున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఆయన సతీమణి భూమన మోనీష చెప్పారు. తిరుపతి 29వ డివిజన్‌లో ఆదివారం కార్పొరేటర్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో భూమన మోనీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి 9వ డివిజన్‌లో పార్టీ నాయకులు ఆదం సుధాకర్‌రెడ్డి, మహ్మద్‌కాసీమ్(చోటాబాయ్) ఆధ్వర్యంలో అభినయ్ సోదరుడు గౌతంరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి నగర ప్రజలంతా అభినయ్‌ని తమ ఇంటి బిడ్డగా భావించి ఆదరించాలని వారు కోరారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాడన్నారు.

ముస్లింల వినాశనానికి మతోన్మాద కూటమి కుట్ర



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనారిటీ రీజనల్ కో ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: అడుగడుగునా ముస్లింలపై వివక్షత చూపుతూ వారి వినాశనానికి మతోన్మాద బీజేపీ, కూటమి కుయుక్తులతో కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని బీజేపీ నేత అమిత్‌షా నిస్సిగ్గుగా మాట్లాడడం చూస్తే ముస్లింలంటే మతోన్మాద బీజేపీకి ఎంత వివక్షత అర్థమవుతోందన్నారు. కుట్ర, కుతంత్రాల రాజకీయాలు నడిపే బీజేపీతో కుమ్మక్కైన టీడీపీ, జనసేన కూటమి నేతలు సైతం ముస్లింలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దగాకోరు రాజకీయాలకు పాల్పడే కూటమికి యావత్ ముస్లింలు గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు వాస్తవాలను గ్రహించి ఐక్యతతో ముందడుగు వేయాలన్నారు.

ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలనలో ముస్లింలను అక్కున చేర్చుకొని ఆదరించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. 11 సంస్థల్లో రాష్ట్ర స్థాయిలో ముస్లింలకు చైర్మన్ పదవులు కల్పించారని, 1074 మందికి వివిధ నామినేటెడ్ పదవులు ఇచ్చారని తెలిపారు. మతోన్మాద కూటమి కుట్ర రాజకీయాలకు బలి కాకుండా మే 13న జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి రెండు ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి చాంద్‌బాషా, అబ్దుల్ గఫూర్, నాయకులు ఎస్ఎం.బాషా, షేక్ సలీం, సులేమాన్, ఎస్.మహ్మద్ పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం

నగరంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం 50వ డివిజన్‌లోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం తిరుపతి 40, 17వ డివిజన్లలో కార్పొరేటర్లు లడ్డు భాస్కర్, తాళ్లూరి రత్నకుమారి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్లాని బాబు, బాలిశెట్టి కిషోర్, తాళ్లూరి ప్రసాద్, పెరుగు బాబూయాదవ్, 8వ డివిజన్‌లో తిరుపతి మునిరామిరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ భూమన అభినయ్‌కి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

– తిరుపతి మంగళం



8వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి ప్రచారం



తిరుపతి 40వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ లడ్డు భాస్కర్



17వ డివిజన్‌లో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్లాని బాబు, తాళ్లూరి ప్రసాద్ ఎన్నికల ప్రచారం

కూటమి నేతల రౌడీయిజం దుర్మార్గం



మాట్లాడుతున్న టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్

తిరుపతి కల్చరల్: గతంలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో కూటమి నేతలు రౌడీయిజంతో దాడులు చేస్తూ అల్లర్లకు తెరలేపడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ నేత, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్ తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో కూటమి నేతల దౌర్జన్యాలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు పోటీ ప్రచారాలు చేసినా ఇలాంటి విషపూరిత సంస్కృతి లేదన్నారు. అయితే చిత్తూరు ప్రజల ఛీత్కారానికి గురై అవకాశవాద రాజకీయాలతో తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరణి ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గిరిపురంలో ప్రశాంతంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ బీసీ నేతలపై దాడులకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం హేయమైన చర్య అన్నారు.

కొరవడిన నిఘా

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ ప్రచారం సాగుతోంది. జీవకోన సచివాలయంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇటీవల టీడీపీలో చేరిన అన్నా రామచంద్రయ్య సోదరులు తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని సచివాలయ సిబ్బంది వాపోతున్నారు. తరచూ అక్కడ టీడీపీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల అధికారులు నిఘా పెట్టి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



సచివాలయం వద్ద అన్నా రామచంద్రయ్య



క్లుప్తంగా

తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది తెలుగు క్యాలెండర్‌ను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాధవ, శ్రీనివాసులు, జయసుధ, రామకృష్ణ, వెంకటరత్నమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యం



కూచిపూడి నృత్య ప్రదర్శన

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కూచిపూడి నాట్యం ప్రేక్షకులను అలరించింది. చిత్తూరుకు చెందిన జయశ్రీ స్కూల్ ఆఫ్ కూచిపూడి, నాట్య గురువు వనజాక్షి ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాటలకు కళాకారులు తేజశ్రీ, నందిని, రవళిక, దీపాళి కుందన, రష్మిక, ధృతి, చక్రీష్, హర్షిత ప్రదర్శన ఆకట్టుకున్నాయి.. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారిని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపకలను అందజేశారు. రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమానికి పెద్దపీట

భాకరాపేట: సీఎం జగనన్న ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని వైఎస్ఆర్ సీపీ పీలేరు నియోజకవర్గ పరిశీలకులు, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి అన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం చినిగేపల్లెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగనన్న పేద, మధ్య తర గతితోపాటు, రైతులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మేనిఫెస్టోను తీసుకొచ్చారని కొనియాడారు. పార్టీ శ్రేణులు మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మారినప్పుడే రాష్ట్రం పురోభివృద్ధి వైపు సాగుతుందన్నారు.

ఈవీఎం కమిషనింగ్‌పై శిక్షణ



సిబ్బందికి ఈవీఎంలపై శిక్షణ ఇస్తున్న చంద్రగిరి రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఈవీఎం కమిషనింగ్‌పై చంద్రగిరి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు, సెక్టర్ అధికారులకు, బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు, బీఎల్‌ఓలకు ఈవీఎం కమిషనింగ్‌పై నాలుగో విడత శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ రోజున చేపట్టాల్సిన విధులు తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ శిక్షణలో 150 మంది సిబ్బంది పాల్గొన్నారు.

గాయని, నటి శ్రీప్రియకు నంది అవార్డు

తిరుపతి కల్చరల్: తిరుపతి రైల్వే కాలనీకి చెందిన జీఎల్.కుమార్ కుమార్తె గాయని, సీరియల్ నటి జి.శ్రీప్రియ ఉత్తమ నటిగా నంది అవార్డు అందుకున్నారు. ఆమె చిరంజీవి సౌభాగ్యవతి, గుండమ్మ కథ సీరియల్స్‌లో అత్యుత్తమ నటనా ప్రతిభ చాటడంతో శిఖరం ఆర్ట్ థియేటర్స్ వారు నంది అవార్డు ప్రదానం చేశారు. శనివారం హైదరాబాద్‌లో సీరియల్స్ నటీనటులను ప్రోత్సహిస్తూ హైదరాబాద్‌లో నిర్వహించిన నంది అవార్డుల ప్రదానోత్సవంలో ఆమెను నిర్వాహకులు నంది అవార్డుతో ఘనంగా సత్కరించారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాం

- సంక్షేమ పథకాలు ఇంటివద్దకే చేరాలంటే.. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి
- మన ఊరికి- మన మోహిత్ కార్యక్రమానికి విశేష స్పందన
- బైక్ ర్యాలీతో కేక పుట్టించిన యువత
- నెన్నూరు పంచాయతీలో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం



చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు



నాగూర్‌కాలనీలో పూలమాలతో ఆహ్వానం



మల్లంగుంటలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: సీఎం జగనన్న ఆశీస్సులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెన్నూరు, తిరుపతి రూరల్ మండలం నాగూరుకాలనీ, మల్లంగుంట, గాంధీపురంలలో మన ఊరికి- మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. సీరామాపురం నుంచి నెన్నూరు వరకు యువత చేపట్టిన బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. మండల నాయకులు గజమాలతో సత్కరించి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే రామాపురంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రతి గడపకు వెళ్లి తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో జరగబోయే మంచిని వివరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా, మీ ఇంటి బిడ్డగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఉత్సాహంగా బైక్ ర్యాలీ

జడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్ఆర్ సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నాగూరు కాలనీ, కేకేవీపురం, శెట్టివారిపల్లి మీదుగా నెన్నూరుకు చేరుకుంది. అనంతరం నెన్నూరు వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు మంగళ హారతులు పట్టి ఆయనకు ఆహ్వానం పలికారు. నెన్నూరు పంచాయతీలో ఇప్పటివరకు రూ.6.17 కోట్లతో 41 రకాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

జగనన్న మేనిఫెస్టోతో పేదలకు మేలు

ప్రజలకు మరింత నమ్మకాన్ని పెంచేలా సీఎం జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఉందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టోపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు. సంక్షేమ పాలనను కొనసాగిస్తామని అన్నివర్గాల ప్రజలకు మరోసారి భరోసా ఇచ్చారన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అన్ని వర్గాలకు సపరిపాలన అందించే సత్తా కేవలం సీఎం జగనన్నకే ఉందన్నారు. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, వెంకటేష్, భాస్కర్ యాదవ్, లోకేష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



గాంధీపురంలో హారతులు పట్టి స్వాగతిస్తున్న మహిళలు



వైఎస్ఆర్ సీపీ నాయకుల ఉత్సాహం



బైక్‌పై ర్యాలీగా వెళుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

టిప్పర్ ఢీకొని కారు ధ్వంసం

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు వద్ద ఆదివారం టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో కారు ధ్వంసమైనట్లు సీఐ శ్రీరామశ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వెళుతున్న ట్రిప్పర్ అంజిమేడు వద్ద ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ముస్లింల వినాశనానికి మతోన్మాద కూటమి కుట్ర




మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ రీజనల్ కో ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: అడుగడుగునా ముస్లింలపై వివక్షత చూపుతూ వారి వినాశనానికి మతోన్మాద బీజేపీ, కూటమి కుయుక్తులతో కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని బీజేపీ నేత అమిత్‌షా నిస్సిగ్గుగా మాట్లాడడం చూస్తే ముస్లింలంటే మతోన్మాద బీజేపీకి ఎంత వివక్షత అర్థమవుతోందన్నారు. కుట్ర, కుతంత్రాల రాజకీయాలు నడిపే బీజేపీతో కుమ్మక్కైన టీడీపీ, జనసేన కూటమి నేతలు సైతం ముస్లింలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దగాకోరు రాజకీయాలకు పాల్పడే కూటమికి యావత్ ముస్లింలు గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు వాస్తవాలను గ్రహించి ఐక్యతతో ముందడుగు వేయాలన్నారు. ఐదేళ్ల వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పాలనలో ముస్లింలను అక్కున చేర్చుకొని ఆదరించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. 11 సంస్థల్లో రాష్ట్ర స్థాయిలో ముస్లింలకు చైర్మన్ పదవులు కల్పించారని, 1074 మందికి వివిధ నామినేటెడ్ పదవులు ఇచ్చారని తెలిపారు. మతోన్మాద కూటమి కుట్ర రాజకీయాలకు బలి కాకుండా మే 13న జరుగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి రెండు ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

కూటమి నేతల రౌడీయిజం దుర్మార్గం

తిరుపతి కల్చరల్: గతంలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో కూటమి నేతలు రౌడీయిజంతో దాడులు చేస్తూ అల్లర్లకు తెరలేపడం దుర్మార్గమని వైఎస్ఆర్ సీపీ నేత, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్ తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో కూటమి నేతల దౌర్జన్యాలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు పోటీ ప్రచారాలు చేసినా ఇలాంటి విషపూరిత సంస్కృతి లేదన్నారు. అయితే చిత్తూరు ప్రజల ఛీత్కారానికి గురై అవకాశవాద రాజకీయాలతో తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరణి ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. చిత్తూరు, ఏలూరు నుంచి అల్లరి మూకలను తిరుపతికి దిగుమతి చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. గిరిపురంలో ప్రశాంతంగా ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్ సీపీ బీసీ నేతలపై దాడులకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం హేయమైన చర్య అన్నారు. నగరాన్ని ప్రపంచంలోనే ఒక మార్గదర్శకంగా తీర్చిదిద్దాలనే తపనతో భూమన కుటుంబం నిరంతరం శ్రమిస్తోందన్నారు. వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌కి అడుగడుగునా అశేష ప్రజాదరణ లభిస్తోందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక కూటమి నేతలు రౌడీ మూకలతో దౌర్జన్యాలు, దాడులకు పాల్పడితే తిరుపతి ప్రజలు సహించరని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ సేవా దళ్ నగర అధ్యక్షుడు అరుణ్ యాదవ్, బీసీ నేత బాలాజీ, నాయకులు కోదండ, చంద్ర, ప్రకాష్, కోటి, వినోద్ పాల్గొన్నారు.

బాధితులను ఆదరించండి



మాట్లాడుతున్న విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని

తిరుపతి కల్చరల్: అక్రమ రవాణాకు గురైన బాధితులు, సెక్స్ వర్కర్స్ సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించి, వారి సమస్యలు పరిష్కరించి, ఆదరించాలని విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 2022 నాటికి దేశంలో సుమారు 1.40 లక్షల మంది వ్యభిచార వృత్తిలో ఉన్నారని పేర్కొన్నారు. జీవనోపాధి లేకపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేరిట మోసపోతూ ఈ వృత్తిలోకి వెళ్లి దీనావస్థలో ఉన్నారన్నారు. అక్రమ రవాణా బాధిత మహిళలకు, సెక్స్ వర్కర్స్‌కు పునరావాసం కల్పించడంలో, వారికి నష్టపరిహారం అందించి, జన జీవనస్రవంతిలో చేర్చే దిశగా ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో హెల్ప్ కమ్యూనికేషన్ ప్రతినిధి రామ్మోహన్, విముక్తి రాష్ట్ర ఉప కార్యదర్శి శాంతి, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

- రెండు కళ్లులా అభివృద్ధి, సంక్షేమం అమలు
- జనం గుండెల్లో స్థానమే జగన్ అజెండా
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- పనపాకం పంచాయతీలో ఎన్నికల ప్రచారం



పనపాకం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: నియోజకవర్గంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ఇది సాధ్యమైందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. రెండు కళ్లులా అభివృద్ధి, సంక్షేమం అమలు చేశారని కొనియాడారు. జనం గుండెల్లో స్థానమే అజెండాగా సీఎం జగన్ పాలన కొనసాగించారని తెలిపారు. ఆదివారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో మన ఊరు - మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. నయారా పెట్రోల్ బంక్ నుంచి పాకాలవారిపల్లి వరకు యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. మోహిత్‌రెడ్డి సైతం బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహం నింపారు. ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటా గుమ్మడి కాయలతో దిష్టి తీసి, హారతులు పట్టారు. అమాసవారిపల్లి, రవణప్పగారి పల్లి, అంబేద్కర్ కాలనీ, బోడిగుట్టవారి పల్లి, తూర్పుపల్లి, పనపాకంపేటలో ఇంటింటికీ పర్యటించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంతో పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్ల వైఎస్ఆర్ సీపీ పాలనలో రూ.11 కోట్ల నిధులతో పంచాయతీలో వాటర్ ప్లాంట్‌లు, సచివాలయం భవనం, సీసీరోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇటువంటి అభివృద్ధి గత 40 సంవత్సరాల కాలంలో జరగలేదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. అభివృద్ధిని కొనసాగిస్తామని తెలిపారు. 25 సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల మేర లబ్ధి చేకూరుతుందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు నెరవేర్చక ప్రజలను మోసగించారని ఆరోపించారు. సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా పెంపు వంటి పథకాలు కూర్పుతో కూడిన మేనిఫెస్టో ప్రజలకు ఆకర్షణీయంగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి కష్టంలోనూ, ఆపదలోనూ అండగా నిలిచామన్నారు. ఇకపై కూడా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. పండుగల సమయంలో ప్రజలతో సంతోషం పంచుకోవాలని కానుకలను అందిస్తుండడం ఆనవాయితీగా చేసుకున్నామని తెలిపారు. ప్రజల్లో నిరంతరంగా ఉంటూ.. ఆపదల్లో.. పండుగల్లోనూ అందరికీ అండగా నిలవడం మా కుటుంబ నేపథ్యం.. నన్ను మీ బిడ్డగా భావించి ఆశీర్వదించి, ఆదరించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను విన్నవించారు. పంచాయతీలో హైస్కూల్ స్థాయిని జూనియర్ కాలేజీకు పెంపు ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఇకపై విద్యార్థులు ఇంటర్ ఇక్కడే చదివే అవకాశం ఉందన్నారు. తిరుపతి రూరల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం తన సంపాదనలో 70 శాతం నిధులు ప్రజల కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మస్తాన్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు దేవానంద్‌రెడ్డి, ఐతేపల్లి సింగిల్ విండో చైర్మన్ వరలక్ష్మి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ సి.హెచ్.రెడ్డప్ప, నాయకులు చెంగల్రాయులు, నాగేశ్వరరావు, ఎంపీటీసీ వెంకటరత్నం, మణి యాదవ్, మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, ఎస్సీ సెల్ నాయకుడు మాతయ్య, అజయ్, మునిరాజ, ఢిల్లీశ్వర్ యాదవ్, రెడ్డప్ప పాల్గొన్నారు.







బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి గజమాలతో సత్కారం